జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం | 1 | ఆగస్టు | 2025 ◆ పేజీలు : 6

## సమాచార హక్కు చట్టం ప్రజల ప్రాథమిక హక్కు

- ప్రజలకు ప్రభుత్వానికి జవాబుదారీ తనంగా అధికారులు ఉండాలి
- సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సులో ప్రధాన కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి




**కొత్తగూడెం కలెక్టరేట్, జులై 31, ప్రజాజ్యోతి :** సమాచార హక్కు ప్రజల ప్రాథమిక హక్కు అని, ప్రజల హక్కును కాపాడటానికి అధికారులు ప్రజలకు ప్రభుత్వానికి జవాబు దారితనంగా వారధిలా నిలువాలని సమాచార హక్కు చట్టం ప్రధాన కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి పిలుపునిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సమాచార హక్కు చట్టం ( ఆర్టిఐ ) అమలు పరిస్థితిని సమీక్షించేందుకు రాష్ట్ర ప్రధాన కమిషనర్

మిగతా 2 లో...




## మెడికల్ బోర్డు పై..

2 లో..

# ప్రజాజ్యోతి ప్రభావం..!

పోలికలేకుండా పోయిన దళారీల పాలకత్వం

ప్రజా జ్యోతి ప్రభావంతో మెడికల్ బోర్డులో కొత్త చైతన్యం!


అవకతవకలపై సింగరేణి యాజమాన్యం, ప్రభుత్వం దృష్టి!

సింగరేణి మెడికల్ బోర్డు వ్యవహారంలో జరిగిన విప్లవాత్మక మార్పులకు ప్రజా జ్యోతి కథనాలే ప్రేరణగా నిలిచాయి. పత్రికా ధర్మానికి నిలువెత్తు ఉదాహరణగా నిలిచిన ప్రజా జ్యోతి... మెడికల్ బోర్డులో అవకతవకలపై వెలిగించిన అక్షరాల దీపం, ఇప్పుడు అగ్ని జ్వాలలుగా మారి అక్రమ వ్యవస్థల్ని కూకటివేళ్లతో కాల్చివేసింది. మెడికల్ బోర్డు చుట్టూ ఏర్పడిన దళారి అక్రమ శృంఖలపై ప్రజా జ్యోతి వెలుగులోకి తీసుకొచ్చిన కథనాల ప్రభావంతో ఈసారి బోర్డు నిర్వహణలో గణనీయమైన మార్పులు కనిపించాయి. గతంలో కనిపించే విధంగా మధ్యవర్తులు, కార్మిక సంఘ నాయకులు, కొంతమంది అధికారులు కలిసి ఒక దళారీ వ్యవస్థను నెలకొల్పి వేల రూపాయల లావాదేవీలు జరిపిన దుస్థితి... ఈసారి కనిపించలేదు.

◆ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి



## ఇసుక అక్రమ దందాలో...
# కొత్త కోణం




- ఒక ట్రిప్పు ఇంటికి.. మిగిలినవన్నీ బయటకే..
- ఇందిరమ్మ ఇండ్ల' పేరిట ఇసుక దందా?
- ఇష్టానుసారంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లు
- లబ్ధిదారులకు తప్పని ఆర్థిక భారం
- ప్రజలకు ఇసుక ట్రక్కు రూ. 6 వేలకు విక్రయం?

**టేకులపల్లి, జూలై31, ప్రజాజ్యోతి:** ఇందిరమ్మ ఇండ్ల పేరిట మండలంలో పలుచోట్ల ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతుంది. ఇందిరమ్మ ఇంటికి

మిగతా 2 లో...

## ప్రభుత్వ ఆసుపత్రులపై...
# ప్రజల్లో నమ్మకం పెరగాలి

- కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**పాల్వంచ(రూరల్), జూలై 31, ప్రజాజ్యోతి:** లక్ష్మీదేవి పల్లి మండలం రేగళ్ల గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయనఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది హాజరు,ఔషధ నిల్వలు,శుభ్రత,రోగులకు అందిస్తున్న

మిగతా 2 లో...



# ముమ్మరంగా వాహన తనిఖీలు

- మావోయిస్టు వారోత్సవాల బంద్

**టేకులపల్లి, జూలై31, ప్రజాజ్యోతి:** భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు, మావోయిస్టుల బంద్ నేపథ్యం లో ఇల్లందు డిఎస్పి చంద్రబాబు ఆధ్వర్యంలో గురువారం టేకులపల్లి సిఐ బత్తుల సత్య నారాయణ, బోడు ఎస్ఐ పి శ్రీకాంత్ పోలీస్ బలగాలతో ముమ్మరం గా వాహన తనిఖీలు చేస్తూ చుట్టు పక్కల ఉన్న ప్రాంతాలను జల్లెడ పట్టారు.రహదారిపై వస్తున్న ప్రతి యొక్క వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి,

మిగతా 2 లో...



## ఇసుక అక్రమ దందాలో కొత్త కోణం

(మొదటి పేజీ తరువాయి...)

అవసరమైన ఇసుకను రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తుండగా.. ఇదే సమయంలో కొందరు దందా జోరును పెంచారనే ప్రచారం జరుగుతుంది. అయితే, దీనికొక నిర్దిష్టమైన ప్రణాళిక లేక పోవడంతో ఇసుకాసురులు దొరికిందే తడువుగా, లబ్ధిదారుల పేరు చెప్పి ఇతర నిర్మాణాలకు తరలిస్తున్నట్టు సమాచారం. త్రిప్పుకొకటి చొప్పున పంచాయతీ కార్యదర్శులు ఇస్తున్న కూపన్లను ఇసుక ట్రాక్టర్ల ఓనర్లు పెద్ద మొత్తంలో పక్కదారి పట్టిస్తున్నట్టు విమర్శలు ఉన్నాయి. పైగా మొత్తంలోనే వసూలు చేస్తుండడంతో లబ్ధిదారులపై ఆర్థిక భారం పడుతుంది. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అందిస్తున్న ఉచిత ఇసుక పక్కదారి పడుతున్నట్లు తెలుస్తుంది. లబ్ధిదారుల పేరు చెప్పి ఇతర నిర్మాణాలకు తరలిస్తున్నట్టు ప్రజలు చర్చించుకుంటున్నారు.ఇండ్లకు ఉచితంగా ఇసుక అందించే లక్ష్యంతో పంచాయతీ కార్యదర్శులకు కూపన్లు పంపిణీ చేసే బాధ్యతలు ఇవ్వడం జరిగింది. అందుకు అనుగుణంగా పంచాయతీ కార్యదర్శులు లబ్ధిదారుల ఇంటి నిర్మాణాలను పరిశీలించి అవసరమైన మేరకు కూపన్లు జారీ చేయడం జరుగుతుంది. లబ్ధిదారులకు ఇసుక అవసరం ఉన్నట్టు సంబంధిత అసిస్టెంట్ ఇంజినీర్లు కూడా అటెస్టేషన్ చేయాల్సి ఉంటుంది. ఏ రోజు జారీ చేసిన కూపన్ మీద ఆ రోజు ఇసుక తెచ్చుకోవాలి. మరుసటి రోజు ఆ కూపన్ చెల్లవనేది వాస్తవం. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకే ఇసుక తరలించాలని నిబంధనలు ఉన్నప్పటికీ అధికారులు ఇసుక సరఫరాను చేస్తుండగా, క్షేత్ర స్థాయిలో మాత్రం పరిస్థితి అందుకు భిన్నంగా కనిపిస్తుందో అర్థం కానీ పరిస్థితి.

### పట్టుబడితేనే వెలుగులోకి...

ఇసుక తరలిస్తున్నట్లు, కూపన్లు లేకుండానే పొద్దంతా యథేచ్ఛగా తరలిస్తున్నారని తెలుస్తుంది. అధికారులు పట్టుకోని పరిశీలిస్తేనే అది అక్రమమా..? సక్రమమా..? అనేది వెలుగులోకి వస్తుంది. రోజు ఇసుక అక్రమ రవాణా కొనసాగుతుంది. ఇదంతా ఇందిరమ్మ ఇండ్ల కోసమేనని చూసే వారెవరైనా అనుకుంటున్నారు. ట్రాక్టర్ల డ్రైవర్లను ప్రశ్నించగా ఇందిరమ్మ ఇండ్లకేనని బుకాయించే ప్రయత్నం చేయడం గమనార్హం. ప్రశ్నించిన వ్యక్తులపై అతి దారుణంగా దుర్భషలాడుతూ వ్యక్తులపైకి అహంకారంతో ప్రవర్తిస్తున్నట్లు సమాచారం. ఈ అక్రమ రవాణాకు అడ్డ కట్టలేదా అని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు సూటిగా ప్రశ్నిస్తున్నారు. బయట అక్రమ రవాణా దారులు ఒక్కొక్క ఇసుక ట్రకుకు రూ. 6 వేలకు అమ్ముకుంటూ దీపమున్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకోవాలనే నానుడి మాటను అనుసరిస్తూ కాసులు వెనకేసుకుంటున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అతి తక్కువ ధరలో ఇసుక అందే విధంగా చూడాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

### ఇసుక ఉచిత కూపన్లు ఇస్తున్నాం: వీరభద్రం, తహసీల్దార్, టేకులపల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఇసుక ఉచిత కూపన్లను ఇస్తున్నాం. ఈరోజు కూపన్లు ఆరోజు తేదీ, సమయం తో జారీ చేయడం జరుగుతుంది. ఆ తేదీలో మాత్రమే ఆ ఇసుకను రవాణా చేసి లబ్ధిదారులకు అందజేయాలి. ఇష్టానుసారంగా ఇసుక రవాణా చేస్తే చర్యలు తీసుకుంటాం.

## ముమ్మరంగా వాహన తనిఖీలు



(మొదటి పేజీ తరువాయి...)

వాహనదారుల లైసెన్సులను పరిశీలించారు. వాహనదారుడు బయటకు వచ్చేటప్పుడు తమ వాహనంకు సంబందించిన ధ్రువపత్రాలను వెంట తీసుకోని రావాలని వాహనదారులకు పోలీసులుసూచించారు. అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తులను ఆపి వారి వివరాలను అడిగి తెలుసుకొని ఆధార్ కార్డు,వాహన పత్రాలు పరిశీలించారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ మావోయిస్టు వారోత్సవాల్లో భాగంగా నియోజకవర్గంలో పోలీసు బలగాలతో తనిఖీలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రజలు నివసిస్తున్నటువంటి ప్రాంతాలలో కొత్తవారు గానీ, అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తుల గురించి పోలీసులకు సమాచారం ఇవ్వాలని వారు తెలిపారు. మీరు ఇచ్చే సమాచారం సమాజంలో ఎటువంటి ప్రానాష్టం, ప్రభుత్వ ఆస్తులు, అమాయకులు బలికాకుండా చర్యలు తీసుకునే విధంగా ఉంటుందని ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో టేకులపల్లి, బోడు పోలీస్ స్టేషన్ ల సిబ్బంది తనిఖీల్లో పాల్గొన్నారు.

# మెడికల్ బోర్డు పై.. ప్రజాజ్యోతి ప్రభావం..!

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జులై 31, ప్రజా జ్యోతి :** సింగరేణి మెడికల్ బోర్డు వ్యవహారంలో జరిగిన విప్లవాత్మక మార్పులకు ప్రజా జ్యోతి కథనాలే ప్రేరణగా నిలిచాయి. పత్రికా ధర్మానికి నిలువెత్తు ఉదాహరణగా నిలిచిన ప్రజా జ్యోతి... మెడికల్ బోర్డులో అవకతవకలపై వెలిగించిన అక్షరాల దీపం, ఇప్పుడు అగ్ని జ్వాలలుగా మారి అక్రమ వ్యవస్థల్ని కూకటివేళ్లతో కాల్చివేసింది. మెడికల్ బోర్డు చుట్టూ ఏర్పడిన దళారి అక్రమ శృంఖలపై ప్రజా జ్యోతి వెలుగులోకి తీసుకొచ్చిన కథనాల ప్రభావంతో ఈసారి బోర్డు నిర్వహణలో గణనీయమైన మార్పులు కనిపించాయి. గతంలో కనిపించేవిధంగా మధ్యవర్తులు, కార్మిక సంఘ నాయకులు,కొంతమంది అధికారులు కలిసి ఒక దళారీ వ్యవస్థను నెలకొల్పి వేల రూపాయల లావాదేవీలు జరిపిన దుస్థితి... ఈసారి కనిపించలేదు.

### గతంలో అవకతవకల చరిత్ర..

ఇంతకుముందు మెడికల్ బోర్డులపై ఆరోపణలేక కాదు.. అత్యంత దురాభిప్రాయం ఉండేది. ఆరోగ్యంగా ఉన్న వారిని "అనారోగ్యంతో బాధపడుతున్నట్టు" చిత్రీకరించి, అర్హతలేని ఉద్యోగాలు కట్టబెట్టడం, వారితో లక్షల్లో డబ్బులు వసూలు చేయడం... ఒక రెగ్యులర్ వ్యవస్థగా మారింది. ఉద్యోగాలపై సామాన్య కార్మికులకు హక్కు లేకుండా, దళారీ ముఠాలకు మాత్రమే అడ్డా అయింది. ఇదంతా అధికారుల, కార్మిక సంఘ నేతల కుమ్మక్కు వ్యవస్థతోనే జరిగింది.

### ఈసారి మారిన దృశ్యం

అయితే ఈసారి పరిస్థితి భిన్నంగా కనిపించింది. ప్రజా జ్యోతి వెలుగులోకి తెచ్చిన అనేక కథనాలపై స్పందించిన యాజమాన్యం, ప్రభుత్వం, ఏసీబీ, విజిలెన్స్.. ఆల్ హ్యాండ్స్ ఆన్ డెక్ అన్నట్టు వ్యవహరించాయి. ముఖ్యంగా మెడికల్ బోర్డు చుట్టూ ఉన్న దళారీ వ్యవస్థపై సమగ్ర స్థాయిలో విచారణలు, ముందస్తు నిఘాలు చేపట్టాయి. ఈ పర్యవేక్షణతో ఎవరి చేతులు మారే అవకాశాలు లేకుండా, డబ్బుల మారవలసిన అవసరాలు తలెత్తకుండా చేశాయి. దళారీ వ్యవస్థకి ఇక ఈసారి చోటే లేకుండా చేసింది. అందుకే ఈసారి మెడికల్ బోర్డులో అనవసరపు అన్ఫిట్ జాబ్ లకు బ్రేక్ పడింది. చాలావరకు నిజంగా తగినవారికే ఇన్వాల్యుడేషన్ వచ్చాయి. అయితే నేటి మెడికల్ బోర్డు ఫలితాల వెనక ప్రజాజ్యోతి ఎన్నో కథనాల కృషి ఉంది. ప్రభుత్వ రంగ సంస్థ ఉద్యోగాలను పరిధికి మించి ఈ మెడికల్ బోర్డు పేరిట విచ్చలవిడిని చేశారు. దీంతో ఎంతోమంది నిరుద్యోగులకు ఉద్యోగం లేకుండా పోతుంది. మెడికల్ బోర్డు పేరిట ఆయా సింగరేణి కి సంబంధించిన కొందరు నేతలు, అధికారులు, సంఘ నాయకులతో పాటు కొందరు దళారులు ఇష్టారీతిన వ్యవహరించి అతిగా సొమ్ము చేసుకున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రజా జ్యోతి దీనిపై ప్రత్యేకంగా ఖండించింది. దీంతో జులై 30,31 న ముగిసిన మెడికల్ బోర్డులో వచ్చిన ఫలితాలు గతాన్ని పోల్చుకుంటే భిన్నంగా ఉండటం తో ఇందులో మార్పు మొదలైందనీ పలువురు తెలుపుతున్నారు. అయితే ఈ మార్పు ఆశ్చర్యమేమి కాదని.. గతంలో కొన్ని పత్రిక కథనాల ద్వారా ఇది యాజమాన్యం దృష్టికి వచ్చినప్పటికీ, దానికి వేదిక మాత్రం ప్రజా జ్యోతి దినపత్రికేనని పలువురు ఉన్నతాధికారులు అభిప్రాయపడుతున్నారు. ప్రజాజ్యోతి కథనాలే అన్ని విచారణలకూ మద్దతుగా నిలిచాయనీ.. అవే ఆధారంగా ఉన్నతాధికారులు, ప్రభుత్వ వ్యవస్థలు, విజిలెన్స్ దాడులకు కారణమయ్యాయనీ అంటున్నారు. దీనికి ఫలితంగా మెడికల్ బోర్డు నిర్వహణలో పారదర్శకత పెరిగిందని విశ్వసిస్తున్నారు.

### ప్రజాజ్యోతి పై ప్రశంసలు..

ప్రజా పక్ష పాత్రికేయ ధర్మానికి నిలువెత్తు నిదర్శనం ప్రజాజ్యోతి అని, ఈ మార్పులో ప్రజా జ్యోతి పాత్రను విస్మరించలేం. ఇది కేవలం వార్తల ప్రచురణ కాదు.. కార్మికుల, రాష్ట్ర నిరుద్యోగుల న్యాయానికి జరిపిన పోరాటం. మీడియా హక్కులు ఎంత ముఖ్యమో, బాధ్యతలూ అంతే విలువైనవని ఈ సంఘటన మరింత స్పష్టం చేసిందని సంస్థలోని ఓ ఉన్నతాధికారి తెలిపారు.

**ఎక్కడ అవకతవక కనిపించినా ప్రజా జ్యోతి కలుపుకుంటుంది. నిజం వెలిగించడమే లక్ష్యంగా, నిజమైన ప్రజాస్వామ్య ప్రచురణకు మార్గదర్శకంగా నిలుస్తుంది.**

## ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకం పెరగాలి – కలెక్టర్ జితేష్ వి. పాటిల్

(మొదటి పేజీ తరువాయి...)

సేవల నాణ్యతను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. ఆసుపత్రిలో ఉన్నటువంటి ఆపరేషన్ గది,లేబర్ రూమును కలెక్టర్ పరిశీలించి ఆపరేషన్ గదిలో మందులు నిల్వ ఉండటాన్ని గమనించి ఇక్కడ ఎందుకు నిల్వ చేశారు, ఆపరేషన్ థియేటర్ ఉపయోగిస్తున్నారా లేదా అని వైద్యులను ప్రశ్నించారు. వైద్యులు మూడు నెలలకు సంబంధించి మందులను ముందుగా నిల్వ చేసినట్లు తగిన ప్రదేశం లేక ఇక్కడ నిల్వ చేసినట్లు వివరించారు.ఆస్పత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండటాన్ని గమనించిన కలెక్టర్ సిబ్బందిని అభినందించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు అందాల్సిన బాధ్యత మనపై ఉంది.ప్రజల్లో ప్రభుత్వ వైద్య వ్యవస్థపై నమ్మకం పెరగాలి అని పేర్కొన్నారు.ఆరోగ్య కేంద్రాలు గ్రామీణ ప్రజలకు మెరుగైన సేవలందించాలంటే వైద్యులు, ఆరోగ్య సిబ్బంది తమ విధుల్లో నిబద్ధతతో,సమయపాలన పాటిస్తూ సేవలందించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు.ఆసుపత్రిలో రోగుల కోసం అవసరమైన రక్తపరీక్షలు, సీజనల్ వ్యాధుల నివారణకు మందుల సరఫరా,ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.వర్షాకాలం నేపథ్యంలో దోమల వల్ల వ్యాపించే వ్యాధులు ఎక్కువగా ఉన్నందున తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రజల ఆరోగ్యం సంరక్షణలో ఆరోగ్య కేంద్రాల పాత్ర కీలకమని అన్నారు.ఆసుపత్రి రికార్డుల నిర్వహణ,వైద్య సేవల నాణ్యత పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులకు సిబ్బందికి సూచించారు.ఆస్పత్రి ఆవరణలో నాటిన మునగ,కరివేపాకు,ఉసిరి చెట్లను కలెక్టర్ పరిశీలించి ఇంకా మిగతా ఖాళీ ప్రదేశంలో కూడా ఈ మొక్కలను నాటాలని సూచించారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఆసుపత్రి వైద్యులు,సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం ప్రజల ప్రాథమిక హక్కు

(మొదటి పేజీ తరువాయి...)

బోరెడ్డి అయోధ్య రెడ్డి, సహ కమిషనర్లు దేశాల భూపాల్ , పి.వి. శ్రీనివాస్ రావు గురువారం జిల్లాకు విచ్చేశారు. ఈ సందర్భంగా కమిషనర్లు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్న వారికి ముందుగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు , జిల్లా ట్రైనింగ్ కలెక్టర్ సౌరబ్ శర్మ లు పూల మొక్కలు ఇచ్చి ఆహ్వానం పలికారు. అనంతరం ప్రధాన కమిషనర్ బోరేటి అయోధ్య రెడ్డి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఐ డి ఓ సి కార్యాలయం ప్రాంగణంలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా కమిషనర్లు మొక్కలు నాటారు. జిల్లాలో సమాచార హక్కు చట్టం కమిషనర్ల పర్యటన నేపథ్యంలో ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరం లో ఆర్.టి.ఐ యాక్ట్ అమలు చేయు విధివిధానాలపై, పౌర సమాచార అధికారులకు చట్టనిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ సందర్భంగా ప్రధాన కమిషనర్ బో రెడ్డి అయోధ్య రెడ్డి మాట్లాడుతూ ఆర్టిఐ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన మొదటిసారిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు రావడం జరిగిందని సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు ఏర్పాటు చేయడానికి జిల్లా కలెక్టర్ , వివిధ శాఖల అధికారులు చూపించిన చొరవ హర్షించదగ్గ విషయం అని అన్నారు. సమాచార హక్కు చట్టం 136 దేశాల్లో అమలు అవుతుందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆర్టిఐ సమర్థవంతంగా అమలవుతుందన్నారు. సమాచార హక్కు చట్టంపై పౌర సమాచార అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ పథకాల అమలు, నిధుల వినియోగం, అవినీతి నిర్మూలన లక్ష్యంగా సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చింది అన్నారు. ఈ చట్టంలోని సెక్షన్లు, సబ్ సెక్షన్ లపై పౌర సమాచార అధికారులు చదివి సమగ్ర అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సమాచార హక్కు చట్టం పై పౌర సమాచార అధికారులకు అవగాహన పెంపొందించే విధంగా రాష్ట్రంలో 11 జిల్లాలు ఎంపిక చేసుకుని చట్టంలోని సెక్షన్ల పై పూర్తి అవగాహన కల్పిస్తున్నామన్నారు. దీని ద్వారా ఆర్టిఐ కేసులను త్వరితగతిన పరిష్కరించవచ్చు అన్నారు. అధికారులందరూ ప్రజలకి తగిన సమాచారం అందించేందుకు ముందుకు రావాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 22 జిల్లాల్లో 17 శాఖల్లో వచ్చే మార్చి లోపు అన్ని కేసులు పరిష్కార మార్గాలు చూపి సమాచారం అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. మరుగున పడిన వ్యవస్థను నూతన ఉత్సాహంతో ముందుకు తీసుకువచ్చి ప్రజలకు ఖచ్చితమైన సమాచారం అందించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ... జిల్లాలో సమాచార హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలయ్యే అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. అన్ని శాఖల అధికారులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించే విధంగా సమావేశాలు మరియు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఎటువంటి పరిస్థితుల్లో నైనా సమాచారం కావాలని దరఖాస్తు చేసుకున్నప్పుడు నిబంధనలకు లోబడి సమాచారం అందించే విధంగా అన్ని శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నామని వివరించారు. ఈ అవగాహన సదస్సులో భాగంగా పౌరసరఫరాల అధికారులకు సమాచార హక్కు చట్టంపై ఉన్న సందేహాలను కమిషనర్లు నివృత్తి చేశారు. జిల్లాకు మొదటి సారిగా విచ్చేసిన సమాచార హక్కు కమిషనర్లను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శాలువా మరియు మెమొంటోతో సత్కరించారు. ఈ అవగాహన సదస్సులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జెడ్పి సీఈవో నాగలక్ష్మి, ఆర్డీవోలు మధు, దామోదర్, అన్ని శాఖల పౌర సమాచార అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన పేద విద్యార్థులకు విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి :డిఇఓ వెంకటేశ్వర చారి

**కొత్తగూడెం కలెక్టరేట్, జూలై 31, ప్రజా జ్యోతి:** విద్యా సౌకర్యానికి నోచుకోని గిరిజన పేద విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను గిరిజన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, పేద విద్యార్థులకు విద్యను అందించేందుకు ఉపాధ్యా యులు ప్రత్యేక కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి కోరారు. పాల్వంచ మండలంలోని బంద్రు గొండ పంచాయతీ పరిధిలోని అటవీ ప్రాంతంలో గల కోయగట్టు గ్రామంకు మంజూరైన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను గురువారం ఆయన ప్రారంభించారు ,ముందుగా గిరిజన గ్రామస్తులు మేళ తాళాలతో విద్యాశాఖ అధికారితో పాటు ఆయనతో వచ్చిన అధికారులందరి కి ఘనస్వాగతం పలికారు. గ్రామంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక షెడ్డులో ఏర్పాటు చేసిన పాఠశాల



ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడు తూ.... గ్రామంలో ఇప్పటివరకు పాఠశాల లేక విద్యార్థులు ఇతర ప్రాంతాలకు పోలేని పరిస్థితిని దృశ్య దీన్నీ దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం నూతనంగా కొత్త పాఠశాలను మంజూరు చేయడం జరిగిందని దీన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రతిరోజు గ్రామంలో ఉన్న బడి ఈడు పిల్లలంద రినీ కూడా పాఠశాలకు పంపించేం దుకు చొరవ చూపాలని అన్నారు. విద్యార్థులందరికీ రెండు జతల యూనిఫాం, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలను అందించడమే కాకుండా మధ్యాహ్న భోజనాన్ని కూడా అమలు చేస్తున్నట్టు ఆయన వెల్లడించా రు. విద్యార్థులకు కావాల్సిన వసతులు అన్ని కల్పించేందుకు తమ వంతు కృషి చేస్తామని ఆయన అన్నారు ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్ సైదులు మాట్లాడుతూ గ్రామం లో చదువు రాని వారందరికి కూడా కొద్ది రోజుల్లో వయోజన విద్య చెప్పిం చేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని దీనికి గాను చదువుకొని వారీ లిస్ట్ త్వరగా తయారుచేసి తమకు అందించవలసిందిగా సంబంధిత సీఆర్పీ ఉపాధ్యాయులను కోరారు ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరా చారి పదవి విరమణ ను పురస్కరించుకొని ఆయనను మండల విద్యాశాఖ అధికా రి ఏ శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో ఘనం గా సత్కరించారు ఈ కార్యక్రమంలో విద్యాశాఖ జిల్లా కోఆర్డినేటర్లు షేక్ సైదులు, సతీష్ కుమార్ అకాడమిక్ మానిటరింగ్ అధికారి నాగరాజు శేఖ ర్ ఎంఈఓ శ్రీరామ్మూర్తి, కాంప్లెక్స్ అసి స్టెంట్ సెక్రటరీ శ్రీనివాస్, సి ఆర్ పి శ్రీని వాస్, ఉపాధ్యాయులు భూక్యా శ్రీనివా స్, భిక్షం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి దంపతులను కలిసిన ఎమ్మెల్యే సతీమణి





**ఇల్లందు, జులై 31, ప్రజాజ్యోతి:** తెలంగాణా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి _ మాధురి దంపతులను ఖమ్మంలోని మంత్రి కార్యాలయంలో గురువారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సతీమణి కోరం లక్ష్మీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, చిల్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## లింగన్న అమరత్వం స్ఫూర్తితో పోరాడుదాం

- సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ

**టేకులపల్లి,జూలై31,ప్రజాజ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి, అజ్ఞాత దళ కమాండర్ కామ్రేడ్ పూనెం లింగన్న6వ వర్ధంతి సందర్భంగా టేకులపల్లి లో సిపిఐ (ఎం.ఎల్ ) న్యూడెమోక్రసీ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం కా.లింగన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సీపీఐ (ఎం –ఎల్ ) న్యూడెమోక్రసీ టేకులపల్లి మండల కార్యదర్శి కల్తీ వెంకటేశ్వర్లు, ఎఐకెయంఎస్ జిల్లా నాయకులు భూక్యా హర్జా,ఐఎఫ్టియు ఏరియా కార్యదర్శి డి. ప్రసాద్ మాట్లాడుతూ గుండాల మండలం రోళ్లగడ్డ అడవుల్లో కామ్రేడ్ లింగన్న ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వం అత్యంత కిరాతకంగా చుట్టుముట్టి పట్టుకొని బూటకపు ఎన్కౌంటర్ పేరిట కాల్చి చంపారని అన్నారు.కామ్రేడ్ లింగన్న విప్లవోద్యమంలో అలుపెరుగని పోరాటాలు నిర్వహించి, పేద ప్రజల కోసం నిరంతరం శ్రమించాడని తెలిపారు.లింగన్న కూడు,గూడు, నీడ లేని పేదలని ఐక్యం చేసి,భూమి లేని పేదలకు భూమి పంచాడని,ఎన్నో గ్రామాలను నిర్మాణం చేశాడని,ఆ క్రమంలోనే దోపిడిదారులు పెట్టుబడిదారులపై పోరాటం నేర్పాడని,పార్టీ నిబంధనలకు కట్టుబడి నిర్మాణం చేసి ప్రజలని ప్రతిఘటన పోరాటం వైపు మళ్ళించాడని వారు అన్నారు.కామ్రేడ్ ఎల్లన్న, బాటన్న,దొరన్న,కాచినపల్లి అమరవీరుల పోరాట వారసత్వంతో ఆయన పోరాటం చేశాడని వారు అన్నారు.లింగన్నను పట్టుకొని పోలీసులు అరెస్టు చేసే అవకాశం ఉన్నప్పటికీ చిత్రహింసలకు గురిచేసి కాల్చి చంపారని వారు ఆరోపించారు.అడవి సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను కామ్రేడ్ లింగన్న ప్రతిఘటించాడని హరితహారం పేరుతో పేదలు సాగు చేసుకుంటున్న భూములను లాక్కుంటున్న గత టిఆర్ఎస్ ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించాడని అందుకే కామ్రేడ్ లింగన్న పై మాజీ సిఎం కెసిఆర్ ప్రభుత్వం కక్షగట్టి బూటకపు ఎన్కౌంటర్ పేరిట హత్య చేసిందని వారు పేర్కొన్నారు. ప్రస్తుత బిజెపి ప్రభుత్వంకేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చి దేశ సంపదను లూటీ చేస్తుందని 3200 ఎకరాల అడవిని ఆదానికి కట్టబెట్టడం కోసం ఆపరేషన్ కగారు పేరుతో ఆదివాసీలను,నక్సలైట్లను అత్యంత క్రూరంగా హత్యలు చేస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికే ప్రభుత్వ రంగాలను కార్పొరేట్ పరం చేశారని దుయ్యబట్టారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను అనుసరిస్తూ,పేద ప్రజలపై నిత్యవసర ధరలు పెంచి పన్నుల భారం వేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విధానాలపై లింగన్న అందించిన పోరాట స్ఫూర్తితో ప్రజల పోరాట ఉద్యమాలు ఒకటే మార్గమని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం–ఎల్ ) న్యూ డెమోక్రసీ నాయకులు ప్రజా సంఘాల నాయకులు తోట కూరి సతీష్, గూగులోతు రామచంద్, నోముల నరేందర్, బిక్య,బాలు, రాములు తదితరులు పాల్గొన్నారు.



## అన్నపురెడ్డిపల్లి డిగ్రీ కళాశాలలో గెస్ట్ లెక్చరర్ల నియామక ప్రక్రియ

- ఆగస్టు 7న ఇంటర్వ్యూలు, డెమో క్లాస్ లు , మూడు విభాగాల్లో ఖాళీలు



**అన్నపురెడ్డిపల్లి, జూలై 31,ప్రజా జ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పురుషుల డిగ్రీ కళాశాల, కొత్తగూడెంలో అతిథి అధ్యాపకుల ఖాళీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీచేశారు. ఈ మేరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రాంతీయ సమన్వయాధికారి సి.హెచ్. రాంబాబు, కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.కె. బు రాన్ ఒక ప్రకటనలో వివరించారు.దరఖాస్తుదారులు సంబంధిత సబ్జెక్టులో పీజీ లో కనీసం 55 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలి. నెట్, సెట్ లేదా పీహెచ్.డి అర్హతలు కలిగినవారికి, బోధన అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యతనివ్వనున్నట్లు తెలిపారు.ఇంటర్వ్యూలు మరియు డెమో తరగతులు ఆగస్టు 7వ తేదీ గురువారంన అన్నపురెడ్డిపల్లి గ్రామంలోని కళాశాల ప్రాంగణంలో నిర్వహించనున్నారు. అభ్య ర్థులు తమ పూర్తి బయోడేటా, అసలు సర్టిఫికెట్లు, జిరాక్స్ ప్రతులు తీసుకొని హాజరుకావాలని కోరారు.

### ఖాళీగా ఉన్న పోస్టులు ఈ విధంగా ఉన్నాయి:

రసాయన శాస్త్రం – 01,వాణిజ్యం – 01,జంతుశాస్త్రం – 01అంతకైనా ఎక్కువ సమాచారం కోసం 9059490623, 9392540836 నంబర్లను సంప్రదించవచ్చునని నిర్వాహకులు సూచించారు.

## పదవీ విరమణ పొందిన ఎలక్ట్రిషన్ ఫోర్ మెన్ కు సన్మానం



**టేకులపల్లి,జూలై 31,ప్రజాజ్యోతి:** ఇల్లందు ఏరియా కెఓసి లో విధులు నిర్వహించి పదవీ విరమణ పొందుతున్న ఎలక్ట్రిషన్ ఫోర్ మెన్ కాలే పుల్లయ్యను తోటి సింగరేణి కెఓసి ఎలక్ట్రిషన్ సిబ్బంది పూలమాలలు, శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా ఎలక్ట్రికల్ ఫోర్ మెన్ లు భూక్య నాగేశ్వరరావు, బుడిగె వెంకటరమణ లు మాట్లాడుతూ ఎలక్ట్రికల్ ఫోర్ మెన్ గా భద్రతతో కోయగూడెం ఓపెన్ కాస్ట్ కువారు చేసిన సేవలను కొనియాడారు. క్రమశిక్షణతో స్నేహపూర్వకంగా మెదిలి కార్మికులకు అండగా నిలిచి అందరి మన్నలను పొందారన్నారు.పదవి విరమణ అనేది అనివార్యమని,ప్రతి ఒక్కరూ పదవీ విరమణ పొందుతారని, వారి జీవితంలో సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.పదవి విరమణ అనేది గొప్ప కెరీర్ మార్గానికి ముగింపు కాదని మీరు ఎల్లప్పుడు మీ ఇతర కెరీర్ కలలను కొనసాగించవచ్చు మీ ముందు అద్భుతమైన,ప్రశాంతవంతమైన కొత్త అధ్యాయం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిషన్లు గుగులోత్ బాసు, ఆర్కే చారి,ఈర్ల రమేష్,కోరి పెల్లి నాగేశ్వరరావు,బద్రు, జనరల్ అసిస్టెంట్స్ బౌసింగ్, మోహన్,సంతోష్,రాజశేఖర్,రాఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీలో అవినీతిని వెలికి తీసేందుకు సామాజిక తనిఖీ

**టేకులపల్లి,జూలై31,ప్రజాజ్యోతి:** ఉపాధి హామీలో అవినీతిని వెలిసి తీసేందుకే సామాజిక తనిఖీ నిర్వహిస్తున్నామని స్టేట్ సాట్ డైరెక్టర్ తమ్మినేని నిర్మల, భద్రాద్రి కొత్తగూడెం అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి ఎన్ రవి,ఎస్టీయం వేణు తెలిపారు.మహాత్మ గాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 2024–2025 ఆర్థిక సంవత్సరం జరిగిన పనులపై 16వ సామాజిక తనిఖీల్లో భాగంగా గురువారం ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించారు.టేకులపల్లి మండలంలోని 36 పంచాయతీల్లో జరిగిన పనులపై అధికారుల సమక్షంలో చేపట్టిన పనులను వివరించారు. మండలంలోని సామాజిక తనిఖీల్లో ఏ ఏ గ్రామాల్లో ఎంత మేర తప్పిదాలు చోటు చేసుకున్నది సామాజిక తనిఖీ బృందాలు అధికారులకు వివరించారు. మండలంలో రూ.1లక్ష23 వేలు రికవరీ చేయాలని, రూ.54 వేలు పెనాల్టీలు వాటిని చెల్లించాలని ఉపాధి సిబ్బంది,ఏపీవోను అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ సాట్ డైరెక్టర్ నిర్మల,ఎస్టియం వేణు, భద్రాద్రి జిల్లా విజిలెన్స్ అధికారి రమణ,ఎంపీడీలో మల్లేశ్వరీ, అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి అనూష,స్టేట్ రిసోర్స్ పర్సనల్ అధికారులు రాజశేఖర్,సుశీల,క్వాలిటీ కంట్రోల్ అధికారి అనిల్, ఎపీవో కాలంగి శ్రీనివాస్, ఈసీ తిరుపతయ్య, అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు , క్షేత్ర సహాయకులు, సాంకేతిక సహాయకులు, ఉపాధి వేతన దారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## తాళ్లగొమ్మూరు పంచాయతీ మోటారు చోరీ



**బూర్గంపహాడ్, జూలై 31 ,(ప్రజా జ్యోతి):**పంచాయతీ కార్యాలయం స్టోర్ రూమ్లో గుర్తుతెలియని వ్యక్తులు మోటారును చోరీ చేసిన సంఘటన బుధవారం రాత్రి చోటుచేసుకుంది. దీనికి సంబంధించి పంచాయతీ కార్యదర్శి తలగాని మురళి తెలిపిన వివరాల ప్రకారం... పంచాయతీ కార్యకలాపాలకు సంబంధించిన వస్తువులను ఫంక్షన్హాల్ పక్కన ఉన్న స్టోర్రూమ్లో ఉంచడం జరుగుతుందని, ఈ క్రమంలో అందులో మరమ్మతుల నిమిత్తం ఉంచిన రూ.20 వేల విలువైన మోటారును ఉంచడం జరిగింది. గురువారం విధుల్లో భాగంగా అక్కడకు వెళ్లిన సిబ్బందికి గది తాళం పగలగొట్టి ఉండటం, వ్యక్తులకు సంబంధించి బూట్లు, చెప్పుల గుర్తులు ఉండటంతో పాటు రిపేరు నిమిత్తం ఉంచిన మోటారు అపహరణకు గురైనట్లు తెలుసుకున్నారు. కార్యదర్శికి సమాచారం అందించడంతో ఆయన ఉదయం స్టోర్రూమ్లో మోటారు అపహరణకు గురైందని ఈ విషయాన్ని ఎంపీడీవో జమలారెడ్డితో పాటు స్థానిక పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా గతంలో ఈ పంచాయతీకి సంబంధించిన ట్రాక్టర్ ఇంజన్ను సైతం గుర్తుతెలియని వ్యక్తులు తగలబెట్టిన సంఘటన పాఠకులకు విధితమే.

## వన మహోత్సవానికి సన్నద్ధం

- వన మహోత్సవం సందర్భంగా కెఓసిలో మొక్కలు నాటే కార్యక్రమం





**టేకులపల్లి, జూలై 31,ప్రజాజ్యోతి:** కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఒక చెట్టు తల్లి పేరుతో (ఎక్ షేడ్ మా కే నామ్ పే)రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవంలో భాగంగా సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్ &ప్లానింగ్) కే. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గురువారం ఇల్లందు ఏరియా కోయగూడెం ఓసీలోని డంప్ యార్డ్ లో మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యకమానికి ముఖ్య అతిథులుగా చీఫ్ కాంసేర్వటార్ ఆఫ్ ఫారెస్ట్ ఆఫీసర్ బీమా నాయక్ ,డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ కిషన్ గౌడ్, ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ కోటేశ్వరరావు, పాల్వంచ ఎఫ్ డి ఓ కృష్ణమాచారి ,కొత్తగూడెం జిఎం శాలెం రాజు, ఇల్లందు జయం వీ .కృష్ణయ్య పాల్గొన్నారు.ఈసందర్భంగా సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్ &ప్లానింగ్)కే.వెంకటేశ్వర్లు,చీఫ్ కాంసేర్వటార్ ఆఫ్ ఫారెస్ట్ ఆఫీసర్ బీమా నాయక్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని మొక్కలు నాటడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించవచ్చన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా సింగరేణి సంస్థ ప్రతిఏటా వేల ఎకరాల్లో మొక్కలు నాటుతుందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమం లొ ఎస్ ఓ టు జీఎం రామస్వామి, పి.ఓ కే.ఓ.సి.గోవింద రావు, ప్రాజెక్ట్ ఇంజనీర్ శివ శంకర్, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ బి.శ్యాం ప్రసాద్, డి.యస్ సి. (సివిల్) వెంకటేశం,ఏరియా సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు అని అధికార ప్రతినిధి బి.శ్యాం ప్రసాద్ తెలిపారు.

# ప్రజాసమస్యల పరిష్కారంకే ప్రణాళిక రూపకల్పన

- పాల్వంచ ఆవిష్కృత సమస్యలపై పలు తీర్మానాలు ఆమోదం
- సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీలో పాల్వంచకు సముచిత స్థానం
- స్థానిక సమరంలో సత్తాచాటుతాం సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం



**పాల్వంచ(రూరల్), జూలై 31,ప్రజా జ్యోతి:**జూలై 26 27 తేదీలలో అశ్వారావుపేట కేంద్రంగా జరిగిన సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 3వ మహాసభలు ఏకగ్రీవంగా ఎన్నుకున్న జిల్లా కమిటీలో పాల్వంచకు సముచిత స్థానం దక్కినట్లు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం తలిపారు.గురువారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో ముఖ్యనాయకులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతనంగా పాల్వంచ నుండి జిల్లా కార్యవర్గ సభ్యులుగా ముత్యాల విశ్వనాథం,ఉప్పుశెట్టి రాహుల్, అడుసుమిల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచంద్ర రావు, ఉప్పుశెట్టి రాహుల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోగా,కౌన్సిల్ సభ్యులుగా బండి నాగేశ్వరరావు,గుండాల నాగరాజు,డీ సుధాకర్,వీ పద్మజ,వరక అజిత్,వీసంశెట్టి విశ్వేశ్వరరావు, నిమ్మల రాంబాబు అన్నారపు వెంకటేశ్వర్లు,ఇట్టి వెంకట్రావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తలిపారు.ఈ మహాసభలలో పాల్వంచ కేంద్రంగా కేటీపీఎస్ లో 800 మెగావాట్ల నూతన స్టేజీలను ఏర్పాటు చెయ్యాలని, స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని,ఎరువుల కర్మాగారాన్ని ఏర్పాటు చేయాలని,పాల్వంచ మున్సిపాలిటీకి కార్పొరేషన్ ద్వారా ఎన్నికలు నిర్వహించాలని,కాలుష్య ప్రభావిత ప్రాంతాలను అభివృద్ధి చేయాలని,పట్టణ ప్రాంతంలో కూడా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వర్తింపచేయాలని, స్పాంజ్ ఐరన్ కర్మాగారాన్ని ఉత్పత్తిలోకి తీసుకురావాలని, పాల్వంచ కేంద్రంగా ఆటోనగర్ ఏర్పాటు చేయాలని తదితర 49 తీర్మానాలు ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించినట్లు తెలిపారు.మహాసభల స్పూర్తితో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందిస్తూనే రానున్న స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతామని తెలిపారు.పాల్వంచ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు దృష్టికి తీసుకొని వెళ్ళి శాశ్వత పరిష్కారం చూయించడానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబా,వీసంశెట్టి పూర్ణచంద్రరావు,ఉప్పుశెట్టి రాహుల్,జిల్లా కౌన్సిల్ సభ్యులు బండి నాగేశ్వరరావు,గుండాల నాగరాజు,డీ సుధాకర్,వీ పద్మజ,వరక అజిత్,వీసంశెట్టి విశ్వేశ్వరరావు, నిమ్మల రాంబాబు అన్నారపు వెంకటేశ్వర్లు,ఇట్టి వెంకట్రావు పాల్గొన్నారు.

## ఫుట్ పాత్ పై షెడ్ తొలగించాలని మెమరాండం

- జూనియర్ కాలేజ్ గ్రౌండ్ ఎదురుగా ఏర్పాటుచేసిన షెడ్డు నిర్మాణం తొలగించాలి.
- సెప్టిక్ ట్యాంక్ ను కబ్జా చేశారని ఈవో కి విన్నవించిన నాయకులు
- సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన గ్రామ పంచాయతీ ఈవో

**భద్రాచలం టౌన్, జులై 31 (ప్రజాజ్యోతి):**భద్రాచలం పట్టణంలోని కాలేజ్ గ్రౌండ్ ఎదురుగా గ్రామపంచాయతీ భద్రాచలం వారు టాయిలెట్స్ కాంప్లెక్స్ నిర్మాణం భాగంగా దాన్ని పక్కనే సెప్టిక్ ట్యాంక్ పైన కొంత మంది కబ్జా చేసి షెడ్ నిర్మాణం చేసి వ్యాపారం చేస్తున్నారని పలు ప్రజా సంఘాల, పార్టీల నాయకులు, ఆటో యూనియన్ జెఎసి నాయకులు ఆటో యూనియన్ జేఏసీ ప్రెసిడెంట్ శంకర్ ఆధ్వర్యంలో ఈవోకి మెమోరాండం అందించారు..గత 30 సంవత్సరాలకు పైచిలుకు ఆటో స్టాండ్ నిర్మాణం ఉందని ఆ ఆటో అడ్డాని నమ్ముకొని వందల మంది కార్మికులు జీవనం కొనసాగిస్తున్నారని దాని పక్కనే ఈమధ్య కాలంలో గ్రామ పంచాయతీ వారు టాయిలెట్స్ రూములు ఏర్పాటు చేశారని దాని పక్కన సెప్టిక్ ట్యాంక్ నిర్మాణం ఉన్న దానిపైన కొంతమంది కబ్జాదారులు ఆర్థికంగా స్థిరపడిన వాళ్లు రేకుల షెడ్డు ఏర్పాటు చేసి ఫ్రూట్స్ వగైరా వ్యాపారం చేస్తున్నారని ఈవో దృష్టికి తీసుకెళ్లారు. అంతేకాకుండా టాయిలెట్స్ పక్కనే ఫ్రూట్స్ అమ్మడం వలన ఈగలు దోమలు ఆ పండ్ల పైన వాడుతున్నాయని ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుందని, ప్రజలు అక్కడ ఆగి ఆటో ఎక్కే పరిస్థితి ఉందని వాళ్లని కూడా ఎక్కనియ్యకుండా చేస్తున్నారని,తక్షణమే ప్రభుత్వ భూమి ఫుట్ పాత్ సెప్టిక్ ట్యాంక్ ను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాన్ని తొలగించాలని వారు గ్రామ పంచాయతీ ఈవో శ్రీనివాస్ కోరారు. గ్రామపంచాయతీ ఈవో స్పందించి పరిశీలించి సెప్టిక్ ట్యాంక్ నిర్మాణాన్ని తీసే విధంగా చర్యలు చేపడతానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో వివిధ ప్రజా కుల పార్టీ నాయకులు పూనెం కృష్ణ దొర, మునిగేళ్ల శివ, ప్రసాద్, శెట్టి రాజారత్నం, పూ నెం ప్రదీప్,సాధన పల్లి సతీష్, నరేష్ ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మాడవీధుల అభివృద్ధిలో సర్వం కోల్పోయిన చిరు వ్యాపారస్తులను ఆదుకోవాలి

- దేవస్థాన ఆధ్వర్యంలో వ్యాపార సముదాయాన్ని నిర్మించి ఇవ్వాలి
- సిపిఐఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు



**భద్రాచలం టౌన్, జూలై 31(ప్రజాజ్యోతి):**భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థాన మాడవీధుల అభివృద్ధిలో సర్వం కోల్పోయిన చిరు వ్యాపారస్తులను ప్రభుత్వం ఆదుకోవాలని దేవస్థానం ఆధ్వర్యంలో వ్యాపార కాంప్లెక్స్లను నిర్మించి చిరు వ్యాపారస్తులకు తక్కువ ధరలకు అద్దెలకు ఇవ్వాలని సిపిఐఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గురువారం రామాలయ మాడవీధుల అభివృద్ధి కోసం కూల్చివేసిన దుకాణ సముదాయాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు చిరు వ్యాపారస్తులు కూల్చివేతలతో సర్వం కోల్పోయామని చిన్నచిన్న షాపు లలో అద్దెలకుంటూ రామయ్య ని నమ్ముకొని జీవనం సాగిస్తున్న తమకు ఇప్పుడు నిలువ నీడ లేకుండా పోతుందని తమ ఆవేదనను మచ్చ దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా మచ్చ మాట్లాడుతూ భద్రాచలం రామాలయ అభివృద్ధిని ప్రతి ఒక్కరు స్వాగతించాల్సిందేనని అదే సందర్భంలో ఎన్నో ఏళ్లగా రామయ్య ని నమ్ముకుని షాపులను అద్దెలకు తీసుకొని చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవించే వందలాది కుటుంబాలు ఈరోజు వీధిన పడుతున్నాయని వారిని ఆదుకోవాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వ దేవాదాయ శాఖ అధికారులపై ఉందని అన్నారు. మాడవీధులకు ఆటంకం లేకుండా దేవస్థానం ఆధ్వర్యంలో షాపింగ్ కాంప్లెక్స్లను నిర్మించి చిరు వ్యాపారస్తులకు సాధారణ ధరలకు అద్దెకి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇక్కడ ఉన్న నిర్మాణాలను కూల్చేసిన అధికారులు ఆ వ్యర్థాలను తొలగించడంలో నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని అప్రభావంతో రామయ్య దర్శనానికి వచ్చే యాత్రికులు తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉందని వెంటనే ఆ వ్యర్థాలను యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ఒకటవ వార్డు కన్వీనర్ ధనకొండ రాఘవయ్య అధ్యక్షత వహించగా రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు పార్వతి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు నాదెండ్ల లీలావతి అజయ్ కుమార్ ఉపేంద్ర కుంజా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు కార్మికుల రెగ్యులరైజేషన్ను ..

# కనీస వేతనం 26 వేలకై అమలు చేయాలి

- ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు పిఆర్సిని నిర్ణయించాలి.
- మధ్యాహ్న భోజన కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించాలి
- ఆటో కార్మికులకు ఇస్తానన్న హామీని తక్షణమే అమలు చేయాలి




**పాల్వంచ(రూరల్), జూలై 31,ప్రజా జ్యోతి:**ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా–టియుసిఐరాష్ట్ర మహాసభ పిలుపులో భాగంగా,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాల్వంచ లోని నవభారత్ సెంటర్ నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి అనంతరం ధర్నా నిర్వహించారు.ఈ ధర్నాలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ మధుసూదన్ రెడ్డి,షేక్ యాకుబ్ షావలి, పాల్గొని మాట్లాడుతూ కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని,పోరాడుతూఉంటే, ఓపక్క ప్రభుత్వాలు 8 గంటల పనిని రద్దుచేసి,282 జీవోను తెచ్చి పది గంటలు పని చేయాలని హుకుం జారీ చేస్తున్నారు.కార్మికులు,ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తే ఎమ్మెల్యే,ఎంపీలు, ఎమ్మెల్సీలు ఒక్క కలం పోటుతో లక్షల రూపాయల జీతాన్ని తీసుకుంటా ఉన్నారు.ఈ ప్రజా ప్రతినిధులు దిగిపోతే 50 వేల రూపాయల ఫించిని తీసుకుంటా ఉన్నారు.ఒక కార్మికుడు 35 సంవత్సరాలు రెక్కలు ముక్కలుగా పని చేసుకుని సంస్థలకు లాభాలు తెస్తే, కార్మికుడు దిగిపోతే,వెయ్యి రూపాయలు పెన్షన్ ఇస్తున్నారు.ఇదెక్కడి న్యాయంకార్మికుడు దిగిపోతే కనీస పెన్షన్ 9వేల రూపాయలు,సామాజిక భద్రతను కల్పించాలి పిఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్, కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం.రేవంత్ రెడ్డి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ ను,విరమించు కొని రాష్ట్ర అసెంబ్లీలో లేబర్ కోడ్స్ అమలును వ్యతిరేకిస్తూ తీర్మానించి కార్మికులపై తమ చిత్తశుద్ధిని,నిరూపించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. మున్సిపల్ గ్రామపంచాయతీ మిషన్ భగీరథ కేజీబీవీ మోడల్ స్కూల్స్ యూనివర్సిటీలోని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు పిఆర్సి నివేదిక ప్రకారం మినిమం బేసిక్ ను నిర్ణయించాలి హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కల్పించాలని కోరుతున్నాం.కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఫిక్స్డ్ టర్మ్ విధానాన్ని రద్దు చేయాలి వెంటనే రెగ్యులరైజ్ చేయాలి, ప్రభుత్వ హాస్పిటల్లో మెడికల్ కాలేజీల లో సిబ్బందికి అర్హత కనుగుణంగా వేతనాలు కేటగిరీ వారీగా వేతనాలు చెల్లించాలి.భవన & ఇతర నిర్మాణ రంగ కార్మికులకు పథకాలు పెంచాలి. ప్రైవేట్ ఇన్సూరెన్స్ కార్మికులకు అప్పగించడాన్ని విరమించుకోవాలి. మున్సిపల్ గ్రామపంచాయతీ హాస్పిటల్స్ మధ్యాహ్న భోజన కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించాలి పెండింగ్ బిల్లులను తక్షణమే మంజూరు చేయాలి. ఆ టో, మోట ర్, హ మాలీ కార్మికులకు సంక్షేమ బోర్డులో ఏర్పాటు చేయాలి కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికులకు సంవత్సరానికి 12,000 వేలు ఇస్తానన్న హామీని తక్షణమే అమలు చేయాలి.సింగరేణి బొగ్గు గనుల ప్రైవేటీకరణను నిలిపివేయాలి. మన బొగ్గు నాణ్యతతో పెంచి ఓపెన్ మార్కెట్ చేయాలి.కేజీబీవీ మోడల్ స్కూల్స్ నాన్ టీచింగ్ సిబ్బందికి పని భారాన్ని తగ్గించాలి వీక్లీ ఆఫ్ లు అమలు చేయాలి ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నాం, తక్షణమే ఈ సమస్యలు పరిష్కరించాలని డిపిఓ వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి నూపా భాస్కర్, ఉపాధ్యక్షులు గోనెల రమేష్,వై గోపాలరావు,పాల్గొని మాట్లాడారు.టియుసిఐ జిల్లా నాయకులు మల్లెల వెంకటేశ్వర్లు,యం రాజశేఖర్, వేల్పుల రమేష్,బి మల్సూర్,వేముల గురునాథం మిట్టపల్లి రాజేందర్, జానయ్యా, బత్తుల వెంకటేశ్వర్లు,కే వీరన్న మల్లెల రామయ్య,శ్రీహరి, కుంజా భాస్కర్ బొల్లి రవి రాణి, కొత్తపల్లి రఘు,సదా వెంకటేశ్వర్లు,భాజ్య శీను, మోటం సంపత్,ఉమా,బాలు, బండారు లక్ష్మి మీన స్వప్న రఫీ సంజీవ్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కిరణ్ స్టార్ ఫ్లెక్సీ వార్షికోత్సవ వేడుక

- నిరుపేద కుటుంబాలకు 25 కేజీల చొప్పున ఇద్దరికీ 50 కేజీల బియ్యం వితరణ



**భద్రాచలం టౌన్, జులై 31 (ప్రజాజ్యోతి ):** వార్షికోత్సవం, పుట్టినరోజు, పెళ్లి రోజు నాడు మనకి ఉన్నదాంట్లో ఇతరులకు సహాయం చేయడం, నిరుపేదలకు, యాచకులకు ఒక పూట కడుపు నింపినవారము అవుతామని స్టార్ ఫ్లెక్స్ కిరణ్ అన్నారు. పట్టణంలోని చర్ల రోడ్డు నందు ఉన్న కిరణ్ స్టార్ ఫ్లెక్స్ 13వ వార్షికోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రేయోభిలాషులు, మిత్రుల సమక్షంలో షాపు వద్ద కేక్ కటింగ్ చేసి అనంతరం పట్టణానికి చెందిన ఇద్దరు నిరుపేద మహిళలకు 25 కేజీలు చొప్పున 50 కేజీల బియ్యాన్ని అందించారు. స్టార్ ఫ్లెక్స్ కిరణ్ మాట్లాడుతూ 2012 లో నిఖిత హాస్పిటల్ పక్కన స్టార్ ఫ్లెక్స్ షాప్ ను స్థాపించడం జరిగింది. కొన్ని అనివార్య కారణాల రీత్యా 3 సంవత్సరాల క్రితం షాప్ ను పాంచ్ జన్య సూపర్ మార్కెట్ పక్కకు మార్చడం జరిగిందని, షాప్ ఎక్కడ ఉన్నప్పటికీ స్టార్ ఫ్లెక్స్ కిరణ్ అనే అభిమానంతో 13 సంవత్సరాల నుంచి ఆధార అభిమానాలు చూపిస్తున్న మా కస్టమర్లకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు పేరుపేరునా ధన్యవాదాలు.రానున్న రోజుల్లో వ్యాపార అభివృద్ధి తో పాటు, సమాజ సేవలో మరెన్నో మంచి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టైలర్ మోహన్, కోకిరాల రవి, మీసాల గోపి, పావురాల హరీష్, స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మేదరమెట్ల భౌతిక కాయానికి కాంగ్రెస్ జెండా కప్పి నివాళులర్పించిన-కొత్వాల



**పాల్వంచ(రూరల్),జూలై 31,ప్రజా జ్యోతి:**సీనియర్ కాంగ్రెస్ నాయకులు, రైతు నాయకులు,రిటైర్డ్ కేటీపీస్ ఏడిఈ మేదరమెట్ల వెంకటేశ్వరరావు అనారోగ్యంతో మృతి చెందారు.గురువారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధి సీతారాంపట్నంలోని ఆయన నివాసంలో ఉంచిన భౌతిక కాయానికి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తో పాటు కాంగ్రెస్ నాయకులు మూడు రంగుల జెండాను కప్పి నివాళులర్పించారు.ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న,ఆళ్ల మురళి,జాలే జానకి రెడ్డి,శ్రీనివాస రెడ్డి,లేబర్ సెల్ చైర్మన్ సాధం రామకృష్ణారావు,బాలు నాయక్,కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు,నల్లమల సత్యం,పైడిపల్లి మహేష్,కందుకూరి రాము,ఉండేటి శాంతి వర్ధన్,బండి నాగరాజు,అలెక్స్,సకినాల రాము తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ సందర్భంగా ఉపాధ్యాయుని సన్మానించిన తోటి ఉపాధ్యాయులు, పాత్రికేయులు





**టేకులపల్లి,జూలై 31,ప్రజాజ్యోతి :** టేకులపల్లి మండలంలోని జిహెచ్ఎస్ స్కూల్ నందు తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేసినటువంటి మంద బాబురావు విద్యా శాఖలో 32 సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసి గురువారం ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా హెచ్ఎం మోహన్ రావు ఆధ్వర్యంలో ఇతర ఉపాధ్యాయుల,పాత్రికేయుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి శేష జీవితం అష్ట ఐశ్వర్య ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తున్నామని తోటి ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మసూద్ ఆలీ, రంగారావు, సురేష్, చందర్ సింగ్, స్వరూప, రాణి, సీతమ్మ, భారతి, పద్మావతి, పుష్పావతి, రంజిత దేవి, శేఖర్, శేషగిరి, కోటేశ్వరరావు, ప్రవీణ్, ఈనాడు శ్రావణ్, సాక్షి భాష, సూర్య దస్రు , నమస్తే తెలంగాణ సందీప్, విజయ క్రాంతి వెంకటేశ్వర్లు, తెలంగాణ కేసరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న ఆర్టీఐ కమీషనర్

**భద్రాచలం టౌన్, జూలై 31(ప్రజాజ్యోతి ):**భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామిని గురువారం తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం ప్రధాన కమీషనర్ బోరెడ్డి అయోధ్యరెడ్డి, సహ కమీషనర్లు పీవీ శ్రీనివాసరావు, డి.భూపాల్ లు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలోని ధ్వజస్తంభం వద్ద, గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించగా అర్చకులు వేదాశీర్వచనం అందించి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉప ఆలయాలైన లక్ష్మితాయారు, అభయాంజనేయస్వామి ఆలయాల్లో పూజలు నిర్వహించారు. వారికి ఆలయ అర్చకులు ఆలయ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.



## మద్యంషాపు ఏర్పాటు కు మద్దత్తు




**ఆళ్ళపల్లి.జులై31.ప్రజాజ్యోతి :** ఆళ్ళపల్లి మండలకేంద్రం లో గురువారం గ్రామపంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన పీసా గ్రామసభలో మద్యం షాపు ఏర్పాటుపై ప్రజల నుండి ఆమోదం లభించింది. 50 మంది ప్రజలు హాజరైన ఈ పీసా గ్రామ సభలో 48 మంది ప్రజలు మద్యం షాప్ ఏర్పాటుకై మద్దతు తెలుపుతూ చేతులు లేపారు. మద్యం షాప్ ఏర్పాటుపట్ల విముఖత చూపుతూ ఇద్దరు చేతులెత్తారు. దీంతో మెజారిటీ ప్రజలు ఏర్పాటుపై ఆమోదం తెలిపినట్టు తీర్మానం చేశారు. ఈ సందర్భంగా వైన్ షాపులో అన్ని రకాల మద్యం బాటిల్ అందుబాటులో ఉంచాలని, ఎమ్మార్పీ



ధరలకు విక్రయించాలని, బెల్ట్ షాపు నిర్వహకులు ఎమ్మార్పీ రేట్ కంటే అదనంగా తీసుకుంటున్నారని ప్రజల నుండి వచ్చిన సూచనల మేరకు కార్యదర్శి శిరీష అప్కారి శాఖ కు పిర్యాదు చేస్తామని ప్రజలకు తీర్మానం చేశారు. ఈ సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ ఎంపీఓ ప్రసాదరావు, వివిధ పార్టీ నాయకులు, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా రైతులు వ్యవసాయం చేసి లాభాలు పొందాలి





**పాల్వంచ(రూరల్),జూలై 31,ప్రజా జ్యోతి:** రైతులు మునగ,ఆయిల్ ఫామ్, పత్తిలో అంతర పంటగా మునగ,ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా వ్యవసాయం చేసి అధిక లాభాలు అన్నారు. చుంచుపల్లి మండలం పరిధిలోని ప్రశాంతి నగర్ రైతు వేదికలో ఏర్పాటు చేసిన సంపూర్ణత అభియాన్ సమరోహ ఆకాంక్ష మేల కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ఏ డి ఏ యు.నరసింహారావు అధ్యక్షత వహించారు.ఈ సమావేశం లో రైతులందరూ నేరుగా వెదజల్లే వరి విధానాన్ని అవలంబించాలని నానో యూరియా వాడాలన్నారు. రైతులకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం చేపట్టే విధానాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వి బాబురావు,పాల్వంచ సొసైటీ చైర్మన్ రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల,కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు, ఆత్మ డి పి డి సరిత,కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త భరత్,ఏ డి ఏ యు.నరసింహారావు,డివిజన్ కు చెందిన వ్యవసాయ శాఖ అధికారులు శంభో శంకర్,రాకేష్, రాజేశ్వరి,కరుణ,నర్మదా,దీపక్ ఆనంద్,పాల్వంచ,జూలూరుపాడు సుజాతనగర్,లక్ష్మీదేవిపల్లి చుంచుపల్లి,కొత్తగూడెం మండలాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

## అంకిత భావంతో పని చేసిన వ్యక్తి ఆవుల శ్రీనివాస్





**ఇల్లందు, జులై 31, ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థలో ఈపి ఎలక్ట్రీషియన్ గా సుమారుగా 37 ఏళ్ళు అంకిత భావంతో పని చేసిన వ్యక్తి ఆవుల శ్రీనివాస్ అని జె కే ఓ సి అధికారులు, ఏఐటియుసి, ఐఎన్టియుసి, టిబిజికెఎస్ నాయకులు కొనియాడారు. గురువారం ఈపి ఎలక్ట్రీషియన్ గా పదవి విరమణ చేసిన ఆవుల శ్రీనివాస్ దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆవుల శ్రీనివాస్ సర్వీస్ లో ఎలాంటి రిమార్క్ లేకుండా పని చేశారని, ఉన్నతాధికారుల సూచనలు, సలహాలు పాటించడం జరిగిందని పేర్కొన్నారు. ఆవుల శ్రీనివాస్ శేష జీవితం సుఖ సంతోషాలు, అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం జెకె కాలనీలోని సీఈఆర్ క్లబ్ లో జరిగిన కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్నేహితులు, తోటి కార్మికులు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు.

## ఆదివాసీ దినోత్సవానికి రావాలని డిప్యూటీ సీఎంను ఆహ్వానించిన పీవో

**భద్రాచలం టౌన్,జూలై 31(ప్రజాజ్యోతి):** తెలంగాణ గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఆగస్టు 9న భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలో జరిగే ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమానికి హాజరుకావాలని ఐటీడీఏ పీవో రాహుల్ ఏపీవో డేవిడ్ఆజ్తో కలిసి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను తన చాంబర్లో గురువారం కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా మ్యూజియం బుక్లెట్, ఉద్దీపకం వర్క్ బ్బుక్-2, కెరీర్ గైడెన్స్ బుక్లెట్లను ఆయన చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ గిరిజన



విద్యాసంస్థల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టిన నేపథ్యంలో పిల్లలు వెనకబడిపోకుండా ఉండేందుకు ఐటీడీఏ పరిధిలో ఆశ్రమ పాఠశాలల్లో ప్రాథమిక స్థాయిలో గిరిజన బాల, బాలికల ఉజ్వల భవిష్యత్తు పీవో రాహుల్ ఉద్దీపకం వర్క్ బుక్-1 అందు బాటులోకి తెచ్చి సఫలీకృతు లయ్యారని, అదేవిధంగా ఉద్దీపకం వర్క్ బుక్-2 ప్రవేశపెట్టి విద్యార్థుల విద్యాభ్యాసానికి ఆయన చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అదేవిధంగా అంతరించిపోతున్న గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు నేటితరం గిరిజన యువతీ, యువకులు, విద్యార్థులు తెలుసుకుని ఆచరించేలా గిరిజన మ్యూజియం ఏర్పాటు చేసి ఐటీడీఏ పేరును ఖండాతరాలకు చాటిచెప్పే ప్రయత్నం చేయడం ఆయనకు గిరిజనులకు ఉన్న ప్రేమకు నిదర్శనమన్నారు.

# బీసి బిల్లు సాధనకై.. నిరాహార దీక్ష

- బీసీ బిల్లు సాధనకు జాగృతి వ్యవస్థాపకురాలు కవిత పిలుపు
- 4, 5, 6 ఆగస్టు తేదీల్లో ఇందిరా పార్క్ వద్ద నిరాహార దీక్ష
- ఇందుకై 26 జిల్లా కేంద్రాల్లో రౌండ్ టేబుల్ చర్చలు
- "ఇది కేవలం కవిత ఉద్యమం కాదు – బీసీ సమాజం స్వభిమాన పోరాటం"
- కాంగ్రెస్ పై బీసీ సంఘాల ఆగ్రహం – మోసం చేసిన పార్టీగా ఆరోపణలు
- వడ్డెర, నాయిన, ఇతర కుల సంఘాలతో పాటు వామపక్ష మద్దతు
- మీడియా సమవేశంలో జిల్లా జాగృతి ఇంచార్జ్ డి. రమేష్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూలై 31, ప్రజాజ్యోతి :** బీసీ బిల్లు సాధన కోసం తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత పిలుపుతో ఆగస్టు 4, 5, 6 తేదీల్లో హైదరాబాద్ ఇందిరాపార్క్ లో నిర్వహించనున్న నిరాహార దీక్షకు భద్రాద్రి కొత్తగూడెం నుంచి బీసీ సంఘాల తరపున పూర్తి మద్దతు లభిస్తోందని జాగృతి జిల్లా ఇంచార్జ్ డి. రమేష్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని కృష్ణ ఇన్ హోటల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో అయన మాట్లాడారు. కామారెడ్డి సభలో బీసీ డిక్లరేషన్ను ప్రకటించిన కాంగ్రెస్ అందుకు అనుగుణంగా ఆ వాగ్దానాన్ని తప్పకుండ నెరవేర్చాలని అన్నారు. బీసి సమాజం ఎదుర్కొంటున్న అసమానతలకై మా జాగృతి వ్యవస్థాపకురాలు ఎప్పటినుండో పోరాటం కొనసాగిస్తున్నారని, కామారెడ్డి డిక్లరేషన్ దశనుంచి ఈ ఉద్యమానికి మరింత ఉద్రిక్తం చేసారని అన్నారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లా కేంద్రాల్లో రౌండ్టేబుల్ సమావేశాలు నిర్వహించి బీసీల సమస్యలు, ప్రాతినిధ్యం, పాలనా విభజనలపై చర్చలు నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్ర జనాభాలో 52 శాతం ఉన్న బీసీలకు న్యాయం జరగకపోవడం పట్ల కవిత చిగురుటాకులా కాదు – వ్యవస్థను ప్రశ్నించే గళంగా నిలుస్తోందని రమేష్ అభిప్రాయపడ్డాడు. ముఖ్యంగా కొన్ని అధికవర్ణ పార్టీల నేతలు ఈ ఉద్యమాన్ని అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. కొత్తగూడెం టౌన్లో కనీస అర్హత కూడా లేని కాంగ్రెస్ మహిళా నాయకులు కొందరు మా అధ్యకురాలి పట్ల విమర్శలు చేస్తున్నారని, అలాంటి వాళ్ళు స్థాయికి తగ్గట్టు నడుచుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో బీసీలకు హామీలు ఇచ్చి దాన్ని మోసం చేసినది కాంగ్రెస్ పార్టీనేనని విమర్శలు గుప్పించారూ. ప్రస్తుతం జరుగుతున్న ఈ దీక్షకు వడ్డెర, నాయిన, యాదవ, మంగలి, కమ్మరి, రాజకులు సహా సుమారు 70 బీసీ కుల సంఘాలతో పాటు సీపీఐ, సీపీఎం లాంటి వామపక్ష రాజకీయ పార్టీలు మద్దతు తెలుపుతున్నట్లు వివరించాడు. బీసీ బిల్లు ఇప్పటికే తెలంగాణ అసెంబ్లీలో ఆమోదమైనప్పటికీ, కేంద్రానికి పంపిన తర్వాత ఆ బిల్లు విషయంలో మరింత స్పష్టత రావాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. దీక్షకు భద్రాద్రి జిల్లాలనుంచి పెద్ద ఎత్తున బీసీ నాయకులు, విద్యార్థి సంఘాలు, సంఘపరిషత్తులు పాల్గొనేలా ఏర్పాట్లు పూర్తయ్యాయని పేర్కొంటూ... ఇది కేవలం ఒక నాయకురాలి పిలుపు కాదు, బీసీ సమాజం స్వభిమాన పోరాటానికి పునాది అని స్పష్టం చేశారు.

## బిఎస్ఎన్ఎల్ సిగ్నల్ పనితీరును మెరుగుపర్చాలి

**ఇల్లందు, జులై 31, ప్రజాజ్యోతి:** ఇల్లందు, పరిసర ప్రాంతలైన రోళ్లపాడు, పూబెల్లి, రోళ్లగడ్డ, బద్దు తండా పరిసర ప్రాంతాలలో బిఎస్ఎన్ఎల్ సిగ్నల్ పనితీరును మెరుగుపర్చాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య కోరారు. ఈనెల 26న జరిగిన దిశ మీటింగ్ లో బిఎస్ఎన్ఎల్ సిగ్నల్స్ పనితీరు గురించి ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రస్తావించడం జరిగింది. దింతో గురువారం జిల్లా కలెక్టర్ జితే ష్ వి. పాటిల్ ఆదేశాల మేరకు బిఎస్ఎన్ఎల్ అధికారులు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ను మర్యాదపూర్వకంగా కలిశారు. రోళ్లపాడు, పూబె ల్లి, రోళ్ల గడ్డ, బద్దు తండా పరిసర ప్రాంతాలకు బిఎస్ఎన్ఎల్ సిగ్నల్ పనితీరు గురించి ఎమ్మెల్యేను అడిగి తెలుసుకున్నారు. పూబెల్లి గ్రామాన్ని అధికారులతో కలిసి సందర్శించి సిగ్నల్ యొక్క సాంకేతిక సమస్యలు తెలుసుకొని తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని అధికారులు తెలిపారు.



ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఎస్ఎన్ఎల్ సిగ్నల్ సమస్య లేకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజీఎం సుభాష్, ఎస్డిఈ సక్రు, జేటిఓ సైదులు, రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు శివరాంజి, ఎమ్మెల్యే పిఏ రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.